క్లుప్తంగా

9న ఉగాది ఆస్థానం

తిరుపతి కల్చరల్: శ్రీగోవిందరాజస్వామి ఆలయంలో ఈనెల 9వ తేదీన ఉగాది పర్వదినం సందర్భంగా ఆస్థానం జరుగనుంది. ఇందులో భాగంగా సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాల, కొలువు, పంచాంగ శ్రవణం, అర్చన నిర్వహిస్తారు. సాయంత్రం 4.30 నుంచి 6 గంటల వరకు పంచాగ శ్రవణం, ఉగాది స్థానం జరుగనుంది.

4న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

శ్రీగోవిందరాజస్వామి వారి ఆలయంలో ఈనెల 4వ తేదీన కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. ఈనెల 9న ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఇందులో భాగంగా గురువారం తెల్లవారుజామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి, తోమాలసేవ, కొలువు, పంచాగశ్రవణం నిర్వహిస్తారు. ఉదయం 7 నుంచి 9 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపడతారు. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి వంటి అన్ని వస్తువులను నీటితో శుద్ధి చేసిన అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, కిచిలీగడ్డ వంటి సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర జలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేస్తారు. అనంతరం భక్తులను ఉదయం 9.30 గంటల నుంచి దర్శనానికి అనుమతిస్తారు.

ఉపాధి కూలీలకు అదనపు వేతనం


పనులను పరిశీలిస్తున్న శ్రీనివాసప్రసాద్

ఏర్పేడు: ఉపాధి కూలీలకు వేసవిలో అదనపు కూలి ఇస్తున్నట్లు డ్వామా పీడీ శ్రీనివాస ప్రసాద్ తెలిపారు. ఆయన సోమవారం సీతారాంపేటలో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించారు. కూలీల మస్టర్‌ను తనిఖీ చేశారు. కూలీల సమస్యలను అడిగితెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ గతంలో కూలీలకు రోజుకు రూ.272 వేతనం ఉండేదన్నారు. ఏప్రిల్ 1 నుంచి రూ.300లకు పెంచినట్లు వివరించారు. పనుల్లో కొలతలను బట్టి వేతనం వస్తుందన్నారు. రోజురోజుకూ ఎండతీవ్రత పెరుగుతోందన్నారు. పని ప్రదేశంలో కూలీలకు నీరు, నీడ, ప్రథమ చికిత్స పెట్టె అందుబాటులో ఉంచాలన్నారు. కూలీలు ఉదయం 6 నుంచి 10 గంటలలోపు పనులు చేపట్టాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల పొలాల్లో పండ్లు, పూలు, మునగ తోటల పెంపకం చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఏపీఓ దేవరి, ఉపాధిహామీ పథకం క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా వార్షికోత్సవం


విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న డాక్టర్ సుధారాణి, డాక్టర్ సుకుమార్

తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండలం పేరూరు నలందనగర్ శ్రీసాయి సుధా ఇంగ్లిష్ మీడియం స్కూల్ 5వ వార్షికోత్సవం సోమవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. సాయి సుధా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రాళ్లపల్లి సుధారాణి, డైరెక్టర్ డాక్టర్ బద్దెల సుకుమార్ ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవస్థలో మార్పు తీసుకునే వచ్చేందుకు చదువు ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు వారు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వెంకటకృష్ణ, మేనేజర్ పుష్ప, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జననేత వెంటే జనం..

- ఈ ఎన్నికల్లో చంద్రబాబు పొత్తులు ఎత్తులు చిత్తులే
- సీఎం జగనన్న వల్లే రూ.1700 కోట్లతో తిరుపతి అభివృద్ధిని చేయగలిగాం
- తిరుపతి ఎమ్మెల్యేగా అభినయ్‌ని ఆశీర్వదించండి
- 19, 20 వార్డుల ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి


ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజలకు అభివాదం చేస్తున్న భూమన కరుణాకరరెడ్డి


భూమనకు హారతి ఇస్తున్న మహిళలు

తిరుపతి మంగళం: నాలుగున్నరేళ్ల పాలనలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పథకాలతో జనమంతా జగనన్న వెంటే ఉన్నారని టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా జగనన్న పాలన సాగించారని, జగనన్న సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడి జీవితంలో వెలుగులు నింపాయని చెప్పారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో తిరుపతిలోని 19, 20వ డివిజన్లలో సోమవారం కార్పొరేటర్లు ఆరణి సంధ్య, రాజమ్మ, వెంకటమునిరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కరుణాకరరెడ్డి, మేయర్ డాక్టర్ శిరీష ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భూమన కరుణారరెడ్డికి ప్రతి గడపలో హారతులు పట్టి, గజమాలలతో సత్కరిస్తూ, పూలవర్షం కురిపిస్తూ అపూర్వస్వాగతం పలికారు. తిరుపతి నగర ప్రజలు భూమన కుటుంబంపై కురిపిస్తున్న ఆత్మీయ, అభిమానానికి ఎమ్మెల్యే కరుణాకరరెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.

పథకాలు మా జీవితాలనే మార్చేశాయి..

స్థానిక ప్రజలు మాట్లాడుతూ జగనన్న అందించిన సంక్షేమ పథకాలు మా జీవితాలనే మార్చేశాయని, తిరుపతిలో అభినయ్‌రెడ్డి చేసిన అభివృద్ధి మరిచిపోలేమని స్థానిక ప్రజలు ఎమ్మెల్యే భూమన ఎదుట సంతోషం వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓట్లు వేసి జగనన్న రుణం తీర్చుకుంటామని మహిళలు ముక్తకంఠంతో చెప్పారు. ఈ సందర్భంగా భూమన కరుణాకరరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధే అజెండాగా భావించి ప్రతిపేదవాడికి మరింత సంక్షేమం ఎలా అందించాలన్న తపన జగనన్నదైతే, ప్రజలకు ఏ విధంగా మాయమాటలు చెప్పి అధికారంలోకి రావాలన్న దురాలోచన చంద్రబాబు, పవన్‌కల్యాన్‌ది అన్నారు. గత 14 ఏళ్ల చంద్రబాబు పాలనలో ప్రజలకు ఏ చిన్నపాటి మేలు చేయలేదు గనుకే ఎన్నికల్లో ఒక్కడిగా వచ్చి పోటీ చేసే దమ్ములేక జనసేన, బీజేపీలతో పొత్తులు పెట్టుకున్న ప్రజాద్రోహి చంద్రబాబు అన్నారు. ఎన్ని పార్టీలతో పొత్తులు పెట్టుకున్నా, ఎన్నిఎత్తులు వేసినా చివరకు అయ్యేది చిత్తేనన్నారు. ఎన్ని పార్టీలు కలిసి వచ్చినా రాష్ట్ర ప్రజలంతా జగనన్న వెంటే ఉన్నారని స్పష్టం చేశారు. రూ.3.45 లక్షల కోట్లను సంక్షేమ పథకాల ద్వారా ప్రతి పేదవాడి ఖాతాల్లోకే నేరుగా అందించిన గొప్ప నేత జగనన్న అని కొనియాడారు. ఈ రోజు తిరుపతిని రూ.1700 కోట్లతో అభివృద్ధి చేయగలిగామంటే అది కేవలం సీఎం జగన్ సహకారం వల్లే సాధ్యమైందన్నారు. తిరుపతిలో జగనన్న అందించిన సంక్షేమ పథకాలతో లబ్ధి పొందిన సుమారు 2 లక్షల మంది వైఎస్సార్‌సీపీకే మద్దతుగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు దొడ్డారెడ్డి సిద్దారెడ్డి, పాముల రమేష్‌రెడ్డి, దుద్దేల బాబు, కార్పొరేటర్లు రామస్వామి వెంకటేశ్వర్లు, పుల్లూరు అమరనాథ్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, శైలజ, దొడ్డారెడ్డి ప్రవళ్లికారెడ్డి, దూదికుమారి, కోటేశ్వమ్మ, ఆదిలక్ష్మి, కల్పనాయాదవ్, తూకివాకం శాలిని, కో–ఆప్షన్ సభ్యులు వెంకటరెడ్డి, పార్టీ నాయకులు పడమటి కుమార్, మబ్బు నాదమునిరెడ్డి, కోబాకు ధనంజయరెడ్డి, సద్దాబాబు, కిషోర్, మురళి, నారాయణరెడ్డి, బ్రహ్మానందరెడ్డి, మాకం చంద్రయ్య, మల్లం రవి, సోమశేఖర్‌రెడ్డి, మునిసుబ్రమణ్యం, లక్ష్మీనారాయణ, కడపగుంట అమరనాథ్ రెడ్డి, తాళ్లూరి ప్రసాద్, కంకనాల రమేష్, సుధా, గీతాయాదవ్, శారద, ప్రమీల పాల్గొన్నారు.

నోటికాడ కూడు లాగేశారు..



గత నాలుగున్నరేళ్లుగా 1వ తేదీ వచ్చిందంటే వలంటీర్లు తెల్లవారుజామునే ఇంటి తలుపు తట్టి మరీ పెన్షన్ ఇచ్చేవారు. పేదోళ్లకు మంచి చేయడం తెలియని దుర్మార్గులు చంద్రబాబు, వపన్‌కల్యాణ్‌లు వలంటీర్లు పెన్షన్లు ఇవ్వనీయకుండా చేసి మా నోటికాడ కూడు లాగేశారు. చంద్రబాబు, పవన్‌కల్యాన్ మంచి చెయ్యరు. మంచి చేసే వారిని చేయనీరు. ఇలాంటి దుర్మార్గులు ఎన్నికల సమయంలో సిగ్గులేకుండా వచ్చి ఓట్లు ఎలా అడుగుతారు? ఓట్లు కోసం వస్తే వారికి ఎలా బుద్ధి చెప్పాలో అలా చెప్తాం.

– చంద్రయ్య, ఎంఆర్‌పల్లి

ఓటుతో బుద్ధి చెబుతాం



ప్రతిఇంటి బిడ్డగా, ప్రతి అవ్వాతాతలకు మనవడిగా ప్రతి నెలా 1వ తేదీ పెన్షన్ అందించే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని నేరుగా ఎదుర్కోలేక వలంటీర్లపై కక్ష సాధించడం దుర్మార్గం. వలంటీర్లను అడ్డుకుంటే లక్షలు, కోట్ల మంది నిరుపేదలకు సంక్షేమ పథకాలు ఎవరిస్తారు. సంక్షేమ పథకాలంటే చంద్రబాబుకు, పవన్‌కల్యాన్‌కు తెలుసా? ఏనాడైన పేదలకు సంక్షేమ పథకాలు అందించింటే వాటి విలువ తెలుస్తాది. 1వ తేదీ పెన్షన్ కోసం ఎదురుచూస్తున్న మాలాంటి వాళ్ల నోట్లో మట్టి కొట్టారు. వారికి జీవితాంతం గుర్తుండేలా ఎన్నికల్లో బుద్ధి చెబుతాం.

–సుబ్బరత్నమ్మ, పింఛన్‌దారురాలు, ఎంఆర్‌పల్లి

జగనన్న పాలనలోనే మహిళా సాధికారత


తిరుపతి 17వ డివిజన్‌లో భూమన అభినయ్‌రెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న ప్రజలు


ఆత్మీయ సమావేశానికి హాజరైన మహిళలు

- తిరుపతిని అభివృద్ధి చేశా..
- వచ్చే ఎన్నికల్లో ఆశీర్వదించి ఓట్లు వేసి గెలిపించండి
- ఆత్మీయ సమావేశంలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి

తిరుపతి మంగళం: ''ప్రతి అక్కా, చెల్లి, అమ్మ సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా బాగుంటేనే వారి ఇల్లు బాగుంటుంది.. అలాగే రాష్ట్రం బాగుంటుంది.. ఇదే ఆలోచనతోనే సీఎం జగనన్న అనేక సంక్షేమ పథకాలను అందించడం వల్లే మహిళా సాధికారత సాధ్యమైంది'' అని తిరుపతి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్ రెడ్డి సగర్వంగా చెప్పారు. తిరుపతి 38వ డివిజన్ సింగాలగుంటలోని మహిళలతో, 17వ డివిజన్‌లోని స్థానిక నాయకులు, ప్రజలతో సోమవారం భూమన అభినయ్‌రెడ్డి త్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు మహిళలు హారతులు పట్టి నీరాజనం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ''జగన్‌మోహన్‌రెడ్డి మహిళలకు చేసినంత మేలు గత ఏ ప్రభుత్వంలో ఏ నాయకుడు చేయలేదన్నారు. జగనన్న అందించిన అమ్మఒడి, వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత, జగనన్న చేదోడు ఇలా.. ఎన్నో సంక్షేమ పథకాలను అందించి తమ జీవితాల్లో వెలుగులు నింపారని సంతోషం వ్యక్తం చేశారు. తిరుపతిలో ఎన్నడూ లేనంతగా అతి చిన్నవయసులోనే మీరు చేసిన అభివృద్ధిని కళ్లారా చూశామన్నారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకే మా ఓటు వేస్తామని ముక్తకంఠంతో చెప్పారు. ఈ సందర్భంగా అభినయ్‌రెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ప్రజలు గంట సమయం ఓటు వేసేందుకు కేటాయిస్తే, నగర ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ఐదేళ్లు బాధ్యతగా పనిచేస్తానన్నారు. తిరుపతి డిప్యూటీ మేయర్‌గా నగర అభివృద్ధికి ఎంతో కృషి చేశానని గుర్తు చేశారు.

ఈ సందర్భంగా భూమన అభినయ్‌రెడ్డి మాట్లాడుతూ 40 ఏళ్లల్లో ఎవరికీ సాధ్యం కాని అభివృద్ధిని చేసి చూపానన్నారు. 22 మాస్టర్‌ప్లాన్ రోడ్ల నిర్మాణంతో తిరుపతి నగరంలోని రహదారులు స్వర్గధామంగా మారాయని సగర్వంగా చెప్పారు. ప్రతి రహదారికి మహనీయులను గుర్తు చేస్తూ వారి పేర్లను రోడ్లకు పెట్టడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో తిరుపతిని క్రైం ఫ్రీ సిటీగా, అత్యంత పరిశుభ్రమైన నగరంగా తీర్చిదిద్దనున్నట్లు చెప్పారు. నగర ప్రజలు కళలో కూడా ఊహించని విధంగా తిరుపతిని అభివృద్ధి చేశాకే తాను ప్రజల వద్దకు ధైర్యంగా వచ్చి ఓట్లు అడుగుతున్నట్లు చెప్పారు. అందరూ ఎన్నికల సమయంలో వచ్చి ఓట్లు వేస్తే అవి చేస్తాం.. ఇవి చేస్తామని గొప్పలు చెప్పి ఎన్నికలు అవగానే వాటిని మరిచిపోతుంటారని తెలిపారు. కానీ మాట చెప్పి మరిచిపోయే తత్వం భూమన కుటుంబానికి లేదన్న విషయం ఇప్పటికే నగర ప్రజలకు తెలిసిందన్నారు. వచ్చే ఎన్నికల్లో తనకు మద్దతుగా ఉండి ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

మదర్స్ మిల్క్ బ్యాంక్ ప్రారంభం రేపు


తల్లిపాల నిధి ప్రాజెక్టు పోస్టర్లు, కరపత్రాలను ఆవిష్కరిస్తున్న రోటరీ క్లబ్ ప్రతినిధులు

తిరుపతి కల్చరల్: తల్లిపాలకు నోచుకోక పోషకాహార లోపంతో అనారోగ్యానికి గురై శిశువులు మరణిస్తున్నారని, వీటిని తగ్గించాలనే సంకల్పంతో ప్రభుత్వ ప్రసూతి, శిశు వైద్యశాల సహకారంతో నూతనంగా ఏర్పాటు చేస్తున్న రోటరీ తల్లిపాల నిధి బుధవారం ఉదయం 10 గంటలకు ప్రారంభిస్తున్నట్లు రోటరీ క్లబ్ కార్యదర్శి సోము రవికుమార్ తెలిపారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన తల్లిపాల నిధి ప్రారంభానికి సంబంధించిన పోస్టర్లు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో వివిధ కారణాలతో తల్లిపాలకు నోచుకోని సుమారు 8 లక్షల మంది చిన్నారులు ఉన్నారని తెలిపారు. వీరంతా పోషకాహార లోపానికి గురవుతూ అనారోగ్యంతో మరణిస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో తల్లిపాలకు నోచుకోక పోషకాహార లోపం బారిన పడకుండా శిశువులను పరిరక్షించాలనే ఉద్దేశంతో ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిలో ఏర్పాటు చేస్తున్న తల్లిపాల నిధి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అతిథి సింగ్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభిస్తారన్నారు. ఎంతో సేవా దృక్పథంతో తాము చేపడుతున్న రోటరీ తల్లిపాల నిధి ప్రాజెక్టుకు మాతృమూర్తులు సహకారం అందించి తద్వారా అభాగ్యులైన చిన్నారులను ఆదుకునేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో రోటరీ క్లబ్ ప్రతినిధులు టెంకాలయ దామోదరం, డాక్టర్ కిషోర్, డాక్టర్ ఆసిఫ్, హేమచందర్, మట్టా పురుషోత్తంరెడ్డి, ఎంసీ రెడ్డెప్పరెడ్డి, కరుణానిధి చిరిపిరెడ్డి, రాజేష్‌కుమార్, లక్ష్మీపతి పాల్గొన్నారు.

4 నుంచి అన్నమయ్య వర్ధంతి ఉత్సవాలు

- తొలి రోజు అలిపిరిలో మెట్లోత్సవం

తిరుపతి కల్చరల్: పదకవితా పితామహుడు తాళ్లపాక అన్నమయ్య 521వ వర్ధంతి ఉత్సవాలు ఈనెల 4వ తేదీ నుంచి 8వ తేదీ వరకు వైభవంగా జరుగనున్నాయి. ఇందులో భాగంగా తొలి రోజైన 4వ తేదీన టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో అలిపిరి పాదాల మండపం వద్ద మెట్లోత్సవం చేపట్టనున్నారు. అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు, భజన మండళ్ల కళాకారులు ఉదయం 6 గంటల నుంచి అన్నమాచార్యుల వారి సప్తగిరి సంకీర్తనా గోష్ఠిగానం నిర్వహిస్తారు. అనంతరం శాస్త్రోక్తంగా మెట్లపూజ జరుగనుంది. తర్వాత కళాకారులు సంకీర్తనలు గానం చేస్తూ కాలినడకన తిరుమల గిరులను అధిరోహిస్తారు. టీటీడీ ఉన్నతాధికారులు, రాష్ట్ర నలుమూలల నుంచి విచ్చేసిన భజన మండళ్ల కళాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. అన్నమయ్య వర్ధంతి ఉత్సవాల్లో భాగంగా ఈనెల 5వ తేదీన తిరుమలలోని నారాయణగిరి ఉద్యానవనంలో గోష్ఠిగానం, సంగీత కార్యక్రమాలు నిర్వహిస్తారు. 6 నుంచి 8వ తేదీ వరకు మూడు రోజుల పాటు అన్నమాచార్య కళామందిరంలో సాహితీ సదస్సులు నిర్వహించనున్నారు. అలాగే తాళ్లపాకలోని ధ్యాన మందిరం, 108 అడుగుల అన్నమయ్య విగ్రహం వద్ద ఆధ్యాత్మిక, భక్తి సంగీత కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

చంద్రబాబుకు ఎందుకింత పగ..!

అవ్వ: నాయనా ప్రసాదూ పింఛినీ ఏదీ....

వలంటీర్: రెండు రోజుల పడుతుందంట అవ్వా..!

అవ్వ: ఒకటో తేదీ తెల్లవారకముందే నిద్రలేపి అవ్వా ఇందో పింఛనీ అంటూ కేక వేసి నిద్రలేపతా వుంటివే... ఏమైంది మనవడా..!

వలంటీర్: చంద్రబాబు నాయుడు అవ్వా తాతలకు, వికలాంగులకు ఒకటోతేదీ పింఛన్ ఇచ్చే వలంటీర్ల మీద ఎన్నికల కమిషన్‌కు అబద్ధాలు చెప్పి నిలిపేశాడు అవ్వా... అందుకే లేటు జరుగుతావుంది.

అవ్వ: ఓరి నాయనా..! మళ్లీ ముసళ్లోలను చంపేందుకు చూస్తాన్నాడే... ఆయన పింఛినీలు ఇచ్చేటప్పుడు పడిన పాట్లు మళ్లీ పడాలనా సామీ.. సచ్చేవాళ్ల మీద చంద్రబాబుకు ఎందుకు ఇంత పగ.. మళ్లా ఓటు వేస్తే మాగెతి రోడ్డు పాలే...

వలంటీర్: బుధవారం సచివాలయంలో పింఛన్ ఇస్తారంట అవ్వా

అవ్వ: కాటికి కాలు సాపుకున్న వాళ్లం.. ఈ ఎండలకు ఆటికి పోయి నిలబడుకుంటే అక్కడే సస్తాం నాయనా.. ఎండలు మండిపోతా ఉంటే....

వలంటీర్: రెండు నెలలు తప్పదు అవ్వా.. మళ్లీ జగన్ వస్తే మామూలు లాగే ఇంటికి వచ్చి పింఛన్ ఇస్తా

తృటిలో తప్పిన పెనుప్రమాదం

- రెండో ఘాట్ రోడ్డులో అదుపు తప్పిన ఆర్టీసీ బస్సు


ఘాట్ రోడ్డులో చెట్టును ఢీకొని ఆగిన ఆర్టీసీ బస్సు

తిరుమల: తిరుమల రెండో ఘాట్ రోడ్డులో ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న భక్తులు పెను ప్రమాదం నుంచి తృటిలో తప్పించుకున్న సంఘటన సోమవారం చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల మేరకు.. తిరుపతి నుంచి తిరుమలకు సప్తగిరి ఎక్స్‌ప్రెస్ ఆర్టీసీ బస్సు ప్రయాణికులతో బయలుదేరింది. రెండవ ఘాట్ రోడ్డు మీదుగా తిరుమలకు వస్తున్న బస్సు హరిణి సమీపంలో అకస్మాత్తుగా అదుపుతప్పి పక్కనే ఉన్న రక్షణ గోడను ఢీకొని చెట్టును లోయలోకి పడకుండా ఆగిపోయింది. అక్కడ చెట్టు లేకపోతే మాత్రం ఘోరప్రమాదం చోటుచేసుకునేది. ఈ ప్రమాదంలో భక్తులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. రోడ్డుపైన ఇంజిన్ ఆయిల్ ఉండడంతోనే బస్సు అదుపు తప్పినట్లు సమాచారం. దీంతో ప్రమాదంపై సమాచారం అందుకున్న వెంటనే అలిపిరి డిపో ఆర్టీసీ అధికారులు, టీటీడీ ఘాట్ రోడ్డు భద్రతా సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని రోడ్డుకు అడ్డంగా తిరిగిన బస్సును సరిచేసి వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు. ప్రమాదంపై తిరుమల ట్రాఫిక్ పోలీసులు పరిశీలిస్తున్నారు.

14 నుంచి అగస్తీశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలు

తిరుపతి(అలిపిరి): నారాయణవనం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయానికి అనుబంధంగా ఉన్న శ్రీ మరగదవల్లీ సమేత అగస్తీశ్వరస్వామివారి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 14 నుంచి 23వ తేదీ వరకు ఘనంగా జరుగనున్నాయని టీటీడీ జేఈఓ వీరబ్రహ్మం సోమవారం తెలిపారు. 13న సాయంత్రం 6 నుంచి రాత్రి 8.30 గంటల వరకు గణపతి ఉత్సవం, అంకురార్పణ నిర్వహిస్తారు. ఏప్రిల్ 14వ తేదీ ఉదయం 6.30 నుంచి 7.30 గంటల మధ్య మేష లగ్నంలో ధ్వజారోహణం నిర్వహించనున్నారు. అదేరోజు రాత్రి 7 గంటలకు చంద్రప్రభ వాహనంపై అగస్తీశ్వరస్వామి భక్తులకు దర్శనమివ్వనున్నారు. రోజూ ఉదయం 10 నుంచి 11 గంటల మధ్య స్వామివారి ఉత్సవ మూర్తులకు స్నపన తిరుమంజనం నిర్వహించనున్నారు. రోజూ రాత్రి 7 గంటలకు స్వామివారి వాహనసేవ ఉంటుంది. 15న సింహ వాహనం, 16న హంస వాహనం, 17న శేషవాహనం, 18న నంది వాహనం, 19న గజవాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. 20న రథోత్సవం కనులపండువగా జరుగనుంది. ఏప్రిల్ 21న రాత్రి 7 గంటలకు కల్యాణోత్సవం, అనంతరం అశ్వవాహన సేవ జరుగనున్నాయి. రూ.500 చెల్లించి కల్యాణోత్సవంలో పాల్గొనే గృహస్తులకు ఉత్తరీయం, రవికె, లడ్డూ, అప్పం, అన్నప్రసాదాలను బహుమానంగా అందజేస్తారు. 22న ఉదయం 9 గంటలకు శ్రీ నటరాజస్వామివారి వీధి ఉత్సవం జరుగనుంది. రాత్రి 7 గంటలకు రావణేశ్వర వాహనంపై అగస్తీశ్వరస్వామి దర్శనమిస్తారు. 23న కైలాసకోనలో త్రిశూలస్నానం ఘనంగా నిర్వహించనున్నారు. అదేరోజు రాత్రి 7 గంటలకు ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో రోజూ కోలాటం, ఆధ్యాత్మిక, భక్తిసంగీత కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

ఆలయ చరిత..

నారాయణవనం ప్రాంతాన్ని పరిపాలించిన శ్రీ పద్మావతీదేవి తండ్రి అయిన శ్రీ ఆకాశ మహారాజు ఈ ఆలయాన్ని నిర్మించినట్టు పురాణాల నుంచి తెలుస్తోంది. ఇక్కడ శ్రీ అగస్తీశ్వరస్వామివారు స్వయంభుగా వెలిశారు. స్వామివారి లింగాకారానికి పీఠభాగం అనగా బాణపట్టమును అమర్చి వేద ఆగమశాస్త్ర ప్రకారం శ్రీ అగస్త్య మహర్షులవారు ప్రతిష్ట చేసి పూజించడం వల్ల స్వామివారికి అగస్తీశ్వరస్వామి అని పేరు వచ్చింది.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక


వైఎస్సార్‌సీపీలో చేరిన నెన్నూరు గ్రామస్తులతో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

రామచంద్రాపురం: మండలంలోని నెన్నూరు పంచాయతీకి చెందిన టీడీపీ నాయకులు శివనారాయణ, ఈశ్వర్‌రెడ్డి, బాలాజీ యాదవ్‌లు తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సమక్షంలో సోమవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి విజయానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి, చెవిరెడ్డి రఘునాథరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు భానుకుమార్‌రెడ్డి, గణపతిరెడ్డి, యోగానందరెడ్డి, ఈశ్వర్, శ్రీకాంత్‌రెడ్డి, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక సాంకేతికతను ఉపయోగించుకోండి


స్టాల్‌ను పరిశీలిస్తున్న డాక్టర్ ఆర్‌సీ అగర్వాల్

తిరుపతి సిటీ: వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికతను ఉపయోగించుకుని విద్యార్థులు, యువత ఉపాధి, ఉద్యోగాల కల్పన దిశగా అడుగులు వేయాలని కేంద్ర వ్యవసాయ పరిశోధన మండలి డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఆర్‌సీ అగర్వాల్ అన్నారు. సోమవారం తిరుపతిలోని వ్యవసాయ కళాశాల, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా క్షేత్రాలను ఆయన సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాతీయ ఆహార భద్రత, పోషక భద్రత యువ వ్యవసాయ శాస్త్రవేత్తల చేతుల్లో ఉందన్నారు. పెరుగుతున్న జనాభా, తరుగుతున్న వనరులను దృష్టిలో పెట్టుకుని అధిక దిగుబడులను పొందే సాంకేతిక పరిజ్ఞానం వైపు పరిశోధనలు జరగాలన్నారు. అనంతరం ఇన్‌స్టిట్యూషనల్ డెవలప్‌మెంట్ ప్లాన్‌లో భాగంగా కళాశాలలో కల్పించిన సౌకర్యాలు, ఆధునిక వ్యవసాయ విధానాలు, పరిశోధనల గురించి అధ్యాపకులు, విద్యార్థులను విచారించారు. అనంతరం వ్యవసాయ పరిశోధనా స్థానంలో ఏర్పాటు చేసిన ప్రయోగశాలను ఆయన సందర్శించారు. ఈసందర్భంగా ఔత్సాహికులకు కేంద్రప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలను ఆయన వివరించారు. అనంతరం ఆయనను వీసీ, అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. ఎన్‌జీ రంగా వ్యవసాయ వర్సిటీ వీసీ డాక్టర్ శారదా జయలక్ష్మీదేవి, అసోసియేట్ డీన్ డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి, డాక్టర్ కరుణాకర్‌సాగర్, డాక్టర్ ఎ.మణి, డాక్టర్ మురళీకృష్ణ, డాక్టర్ సత్యగోపాల్, డాక్టర్ మురళీకృష్ణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేటి నుంచి మహాకుంభాభిషేకం

- ప్రారంభానికి సిద్ధమైన తాళ్లపాక పెద్ద గంగమ్మ ఆలయం
- ముఖ్యఅతిథిగా ఈఓ ధర్మారెడ్డి


సరికొత్తగా సిద్ధమైన తాళ్లపాక పెద్ద గంగమ్మ ఆలయం

తిరుపతి కల్చరల్: ఆర్టీసీ బస్టాండ్‌కు సమీపంలో వెలసిన అత్యంత ప్రాచీనమైన శ్రీతాళ్లపాక పెద్ద గంగమ్మ ఆలయం సరికొత్త హంగులతో పునర్నిర్మాణ పనులు పూర్తి చేసుకుని ఆరంభానికి సిద్ధమైంది. హిందూ దేవదాయ ధర్మదాయ శాఖ, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ పునః ప్రారంభ పనులు పూర్తి చేశారు. ఈ మేరకు మంగళవారం నుంచి మూడు రోజుల పాటు ఆలయ జీర్ణోద్ధరణ–పునః ప్రతిష్ఠ మహా కుంభాభిషేక మహోత్సవం క్రతువు ప్రారంభం కానుంది. తిరుపతి క్షేత్ర గ్రామ దేవత శ్రీతాళ్లపాక పెద్ద గంగమ్మ దేవతా యంత్రం, విగ్రహం, శిఖర కలశ పునఃప్రతిష్ఠ కుంభాభిషేక మహోత్సవం చేపట్టనున్నారు. ఇందులో భాగంగా మంగళవారం ఉదయం 8 గంటలకు యాగశాల సంస్కారాలు, దీక్షా ప్రకరణం, వాస్తు యాగం, పర్యగ్నికరణం చేపట్టి, సాయంత్రం 6 గంటలకు అంకురార్పణ, రాత్రి 7 గంటలకు జలాధివాసం నిర్వహిస్తారు. 3వ తేదీ బుధవారం ఉదయం 10 గంటలకు పంచగవ్య అధివాసం, బింబ శుద్ధి, సాయంత్రం 4 గంటలకు ధాన్యాధివాసం, 5 గంటలకు పుష్పాధివాసం, 7 గంటలకు శయ్యాధివాసం వంటి కార్యక్రమాలు చేపడతారు. చివరి రోజు గురువారం ఉదయం 6.24 గంటలకు గర్తన్యాస, శిలన్యాస, రత్నన్యాస, ధాతున్యాసములు చేపడతారు. అనంతరం 8.20 నుంచి 9.10 గంటల మధ్య శ్రీతాళ్లపాక పెద్ద గంగమ్మ యంత్ర, విగ్రహ, శిఖరకలశ, స్థాపన జరుగనుంది. 10.45 గంటలకు మహాపూర్ణాహుతి నిర్వహిస్తారు. తరువాత 11.44 గంటలకు అభిజిత్ లగ్నంలో మహా కుంభాభిషేక మహోత్సవం శాస్త్రోక్తంగా చేపడతారు. మధ్యాహ్నం 12 గంటలకు అమ్మవారి దివ్య మంగళ విగ్రహానికి సర్వాలంకరణ చేపట్టి శ్రీతాళ్లపాక పెద్ద గంగమ్మ దేవత ప్రథమ దర్శనం, నక్షత్ర హారతి నిర్వహిస్తారు. అనంతరం 12.30 గంటలకు అన్న సంతర్పణం, అన్నప్రసాద వినియోగం నిర్వహించనున్నారు. ఈ కుంభాభిషేక మహోత్సవానికి ప్రత్యేక ఆహ్వానితులుగా టీటీడీ ఈఓ ఏవీ ధర్మారెడ్డి, గౌరవ అతిథులుగా దేవదాయ శాఖ అధికారులు హాజరు కానున్నారు.

క్లుప్తంగా

సర్పంచ్ సునీత సోదరుడికి పరామర్శ



సురేష్‌ను పరామర్శిస్తున్న మోహిత్‌రెడ్డి

పాకాల: ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన దామలచెరువు సర్పంచ్ సునీత సోదరుడు సురేష్‌ను తుడా చైర్మన్, చంద్రగిరి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆదివారం రాత్రి పరామర్శించారు. స్కూటర్‌పై వెళ్తూ అదుపు తప్పి ప్రమాదం చోటు చేసుకున్న ఘటనలో సురేష్ గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న మోహిత్‌రెడ్డి బాధితున్ని తన నివాసంలో కలసి పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని చెప్పారు. కార్యక్రమంలో పొలిటికల్ ఇన్‌చార్జ్ పులికేశవమూర్తి రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా వార్షికోత్సవం



విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న డాక్టర్ సుధారాణి, డాక్టర్ సుకుమార్

తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండలం పేరూరు నలందనగర్ శ్రీసాయి సుధా ఇంగ్లిష్ మీడియం స్కూల్ 5వ వార్షికోత్సవం సోమవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. సాయి సుధా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రాళ్లపల్లి సుధారాణి, డైరెక్టర్ డాక్టర్ బద్దెల సుకుమార్ ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవస్థలో మార్పు తీసుకునే వచ్చేందుకు చదువు ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు వారు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వెంకటకృష్ణ, మేనేజర్ పుష్ప, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తృటిలో తప్పిన పెనుప్రమాదం



ఘాట్ రోడ్డులో చెట్టును ఢీకొని ఆగిన బస్సు

తిరుమల : తిరుమల రెండో ఘాట్ రోడ్డులో ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న భక్తులు పెను ప్రమాదం నుంచి తృటిలో తప్పించుకున్న సంఘటన సోమవారం చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల మేరకు.. తిరుపతి నుంచి తిరుమలకు సప్తగిరి ఎక్స్‌ప్రెస్ ఆర్టీసీ బస్సు ప్రయాణికులతో బయలుదేరింది. రెండవ ఘాట్ రోడ్డు మీదుగా తిరుమలకు వస్తున్న బస్సు హరిణి సమీపంలో అకస్మాత్తుగా అదుపుతప్పి పక్కనే ఉన్న రక్షణ గోడను ఢీకొని చెట్టును లోయలోకి పడకుండా ఆగిపోయింది. అక్కడ చెట్టు లేకపోతే మాత్రం ఘోరప్రమాదం చోటుచేసుకునేది. ఈ ప్రమాదంలో భక్తులు స్వల్పగాయాలతో బయటపడ్డారు. రోడ్డుపైన ఇంజిన్ ఆయిల్ ఉండడంతోనే బస్సు అదుపు తప్పినట్లు సమాచారం. దీంతో ప్రమాదంపై సమాచారం అందుకున్న వెంటనే అలిపిరి డిపో ఆర్టీసీ అధికారులు, టీటీడీ ఘాట్ రోడ్డు భద్రతా సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని రోడ్డుకు అడ్డంగా తిరిగిన బస్సును సరిచేసి వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు. ప్రమాదంపై తిరుమల ట్రాఫిక్ పోలీసులు పరిశీలిస్తున్నారు.

4 నుంచి అన్నమయ్య వర్ధంతి ఉత్సవాలు

తిరుపతి కల్చరల్: పదకవితా పితామహుడు తాళ్లపాక అన్నమయ్య 521వ వర్ధంతి ఉత్సవాలు ఈనెల 4వ తేదీ నుంచి 8వ తేదీ వరకు వైభవంగా జరుగనున్నాయి. ఇందులో భాగంగా తొలి రోజైన 4వ తేదీన టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో అలిపిరి పాదాల మండపం వద్ద మెట్లోత్సవం చేపట్టనున్నారు. అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు, భజన మండళ్ల కళాకారులు ఉదయం 6 గంటల నుంచి అన్నమాచార్యుల వారి సప్తగిరి సంకీర్తనా గోష్ఠిగానం నిర్వహిస్తారు.

మోహిత్‌ను ఆదరించండి

- ఆపదలో ఆదుకోవడమే చెవిరెడ్డి కుటుంబానికి తెలుసు
- తండ్రికి తగ్గ తనయుడిగా మోహిత్ మీ అందరికీ సేవ చేస్తాడు
- మీతోనే మీ మోహిత్ కార్యక్రమంలో చెవిరెడ్డి లక్ష్మి



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న చెవిరెడ్డి లక్ష్మి

తిరుపతి రూరల్: ''తన అభిమాన నేత జగనన్న స్ఫూర్తి, తండ్రి చెవిరెడ్డి ఆశయాలతో అతి చిన్న వయసులో ఎన్నికల రణరంగంలోకి వచ్చిన మోహిత్‌ను మీ బిడ్డగా ఆదరించాలని, మే 13న జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధి యథావిధిగా కొనసాగుతుందని చెవిరెడ్డి లక్ష్మి విజ్ఞప్తి చేశారు. తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట గ్రామంలో ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి, పార్టీ డివిజన్ అధ్యక్షుడు అగరాల దేవారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ''మీతోనే మీ మోహిత్'' కార్యక్రమంలో రెండో రోజు సోమవారం చెవిరెడ్డి లక్ష్మి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి స్థానికుల నుంచి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా మోహిత్ రెడ్డిని చిన్నప్పటి నుంచి చూస్తున్న మీ అందరికీ తెలుసు ఆపదలో ఉన్న వారికి సాయం చేయడం తప్పా హాని తలపెట్టడం తెలియదని వివరించారు. కరోనా సమయంలో తన తండ్రి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డితో కలసి కరోనా బారిన పడిన వారిని కాపాడడంలో అతను పడిన కష్టాన్ని గుర్తుంచుకోవాలని కోరారు. అదేవిధంగా తుమ్మలగుంట గ్రామం రూపురేఖలు మార్చడంలో తండ్రీ, కొడుకులు చూపించిన శ్రద్ధకు ఓట్లు ద్వారా తోడ్పాటు అందించాలని కోరారు. మోహిత్ రెడ్డి గెలుపు వల్ల తుమ్మలగుంట కీర్తి మరింత ఇనుమడిస్తుందని, అందరికీ ఉపయోగపడే అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయన్నారు. ప్రజల కష్టాలు తెలుసుకుని మీ అందరికీ సేవ చేయడమే మోహిత్ లక్ష్యంగా పెట్టుకున్నారని, మీ అందరి బిడ్డగా పిలిస్తే పలికే నాయకుడిగా అందుబాటులో ఉంటారన్నారు. ప్రతి ఇంటా చెవిరెడ్డి లక్ష్మి చేసిన విజ్ఞప్తికి అపూర్వ స్పందన లభించింది. మోహిత్ రెడ్డిని ఎమ్మెల్యేగా ఆదరిస్తామని, తప్పకుండా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదిస్తామని తుమ్మలగుంట వాసులు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక మహిళలు, పెద్దలు పాల్గొన్నారు.





తుమ్మలగుంటలో గడప గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తున్న చెవిరెడ్డి లక్ష్మి

నీలకృష్ణారెడ్డికి నివాళి



మృతుడు నీలకృష్ణారెడ్డికి నివాళులర్పిస్తున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

రామచంద్రాపురం: మండలంలోని పాతవేపకుప్పం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ పంచాయతీ కన్వీనర్ సుబ్రమణ్యంరెడ్డి (మణి రెడ్డి) కుమారుడు నీలకృష్ణారెడ్డి (బాలు) (24) సోమవారం గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మృతుడి గ్రామానికి చేరుకుని నీలకృష్ణారెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఏ అవసరం వచ్చినా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆయన వెంట సర్పంచ్ హిమాల్‌రెడ్డి, నారాయణరెడ్డి, శేఖర్, పురుషోత్తంరెడ్డి, కృష్ణమూర్తిరెడ్డి, లీలాకృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.



నీలకృష్ణారెడ్డి కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక



వైఎస్సార్‌సీపీలో చేరిన నెన్నూరు గ్రామస్తులతో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

రామచంద్రాపురం: మండలంలోని నెన్నూరు పంచాయతీకి చెందిన టీడీపీ నాయకులు శివనారాయణ, ఈశ్వర్‌రెడ్డి, బాలాజీ యాదవ్‌లు తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సమక్షంలో సోమవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి విజయానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి, చెవిరెడ్డి రఘునాథరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు భానుకుమార్‌రెడ్డి, గణపతిరెడ్డి, యోగానందరెడ్డి, ఈశ్వర్, శ్రీకాంత్‌రెడ్డి, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

9న ఉగాది ఆస్థానం

తిరుపతి కల్చరల్: శ్రీగోవిందరాజస్వామి ఆలయంలో ఈనెల 9వ తేదీన ఉగాది పర్వదినం సందర్భంగా ఆస్థానం జరుగనుంది. ఇందులో భాగంగా సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాల, కొలువు, పంచాంగ శ్రవణం, అర్చన నిర్వహిస్తారు. సాయంత్రం 4.30 నుంచి 6 గంటల వరకు పంచాగ శ్రవణం, ఉగాది స్థానం జరుగనుంది.

4న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

శ్రీగోవిందరాజస్వామి వారి ఆలయంలో ఈనెల 4వ తేదీన కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. ఈనెల 9న ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఇందులో భాగంగా గురువారం తెల్లవారుజామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి, తోమాల సేవ, కొలువు, పంచాగశ్రవణం నిర్వహిస్తారు. ఉదయం 7 నుంచి 9 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపడతారు. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి వంటి అన్ని వస్తువులను నీటితో శుద్ధి చేసిన అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, కిచిలీగడ్డ వంటి సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర జలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేస్తారు. అనంతరం భక్తులను ఉదయం 9.30 గంటల నుంచి దర్శనానికి అనుమతిస్తారు.

చంద్రబాబుకు ఎందుకింత పగ..!

అవ్వ: నాయనా ప్రసాదూ పింఛినీ ఏదీ....

వలంటీర్: రెండు రోజుల పడుతుందంట అవ్వా..!

అవ్వ: ఒకటో తేదీ తెల్లవారకముందే నిద్రలేపి అవ్వా ఇందో పింఛనీ అంటూ కేక వేసి నిద్రలేపతా వుంటివే... ఏమైంది మనవడా..!

వలంటీర్: చంద్రబాబు నాయుడు అవ్వా తాతలకు, వికలాంగులకు ఒకటోతేదీ పింఛన్ ఇచ్చే వలంటీర్ల మీద ఎన్నికల కమిషన్‌కు అబద్ధాలు చెప్పి నిలిపేశాడు అవ్వా... అందుకే లేటు జరుగుతావుంది.

అవ్వ: ఓరి నాయనా..! మళ్లీ ముసళ్లోలను చంపేందుకు చూస్తాన్నాడే... ఆయన పింఛినీలు ఇచ్చేటప్పుడు పడిన పాట్లు మళ్లీ పడాలనా సామీ.. సచ్చేవాళ్ల మీద చంద్రబాబుకు ఎందుకు ఇంత పగ.. మళ్లా ఓటు వేస్తే మాగెతి రోడ్డు పాలే...

వలంటీర్: బుధవారం సచివాలయంలో పింఛన్ ఇస్తారంట అవ్వా

అవ్వ: కాటికి కాలు సాపుకున్న వాళ్లం.. ఈ ఎండలకు ఆటికి పోయి నిలబడుకుంటే అక్కడే సస్తాం నాయనా.. ఎండలు మండి పోతా ఉంటే....

వలంటీర్: రెండు నెలలు తప్పదు అవ్వా.. మళ్లీ జగన్ వస్తే మామూలు లాగే ఇంటికి వచ్చి పింఛన్ ఇస్తా

పేదల సంక్షేమమే జగనన్న లక్ష్యం



ఐతేపల్లిలో పర్యటిస్తున్న చెవిరెడ్డి మంజుల

- చంద్రగిరి ఎమ్మెల్యేగా మోహిత్‌రెడ్డిని ఆశీర్వదించండి
- చెవిరెడ్డి మంజుల



చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆశీర్వదించాలంటూ వృద్ధురాలిని అభ్యర్థిస్తున్న చెవిరెడ్డి మంజుల

చంద్రగిరి: పేదల సంక్షేమమే లక్ష్యంగా పాలన అందించిన సీఎం వైఎస్ జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని చెవిరెడ్డి మంజుల అన్నారు. 'మీతోనే..మీ మోహిత్' కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల పరిధిలోని ఐతేపల్లి పంచాయతీలో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఫాజిలా ఆధ్వర్యంలో గ్రామస్తులు ఆమెకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆమె ప్రతి గడపకు వెళ్లి, జగనన్న ప్రభుత్వంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చేసిన మేలును వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కులమతాలకు అతీతంగా సీఎం వైఎస్ జగన్ సంక్షేమ పథకాలను అందించారన్నారు. ఆయన అడుగుజాడల్లో చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కులమతాలు, రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ మేలు చేశారని గుర్తు చేశారు. తుడా చైర్మన్‌గా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సైతం తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ అనతి కాలంలోనే అభివృద్ధిని పరుగులు పెట్టించారని తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మోహిత్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటే నియోజకవర్గాన్ని అప్డేట్ చేయడానికి సిద్ధంగా ఉన్నాడని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సింగిల్‌విండో చైర్మన్ వరలక్ష్మి, మునికృష్ణారెడ్డి, మల్లం రాజశేఖర్, పరంధామ నాయుడు, అంజద్‌ఖాన్, పెద్దసంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

వారపు సంతలో భోజనం వితరణ

పాకాల: స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో నిర్వహిస్తున్న వారపు సంతలో రైతులకు, వ్యాపారస్తులకు చంద్రగిరి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్, చంద్రగిరి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఉచితంగా భోజనాలను అందజేశారు. సోమవారం స్థానిక నాయకుల చేతుల మీదుగా భోజనాలను సరఫరా చేశారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ రైతులు, సన్న, చిన్నకారు రైతులు, వ్యాపారస్తులు భోజనాలకు ఇబ్బంది పడకూడదని, అందరూ బాగుండాలనే ఉద్దేశంతో భోజనాలను సరఫరా చేస్తున్నారని వివరించారు. పాకాలతో పాటు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో జరిగే వారపు సంతల్లో భోజనాలను సరఫరా చేస్తున్నారని వివరించారు. అన్ని సమయాల్లో తమకు అండగా ఉంటున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి కుటుంబానికి రుణపడి ఉంటామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సంతలో ప్రజలకు భోజనాలు వడ్డిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

సంక్షేమ సారథికి మరోసారి పట్టం కట్టండి



సప్తగిరినగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

- వచ్చే ఎన్నికల్లో మోహిత్‌రెడ్డిని ఆశీర్వదించండి
- చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి

తిరుపతి మంగళం : పేదప్రజల సంక్షేమమే లక్ష్యంగా గత ఐదేళ్లుగా ఏ నాయకుడికి సాధ్యం కానన్ని సంక్షేమ పథకాలు అందించిన సంక్షేమ సారథి జగనన్నకు మళ్లీ పట్టం కట్టాలని చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి కోరారు. సోమవారం ఆయన మంగళం సప్తగిరినగర్‌లో పంచాయతీ ఇన్‌చార్జ్, ఉపసర్పంచ్ అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ''మీతోనే మీ మోహిత్'' కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేసిన ఆయన, తర్వాత ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమ సారథి జగనన్నకు మరోసారి పట్టం కట్టాలని, చంద్రగిరిలో తన అన్నయ్య మోహిత్ రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతిగడపలో స్థానిక ప్రజలు హర్షిత్ రెడ్డికి హారతులు పట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గ ప్రజల సంక్షేమ, అభివృద్ధి కోసం ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేసిన మేలు జీవితంలో ఎన్నడూ మరిచిపోలేమని స్థానిక ప్రజలు చెప్పారు. కరోనా సమయంలో అంతా ఇళ్లలో దాక్కుంటే ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ప్రతి ఇంటి బిడ్డగా తోడుండి ఆపదలో ఆదుకున్నారని తెలిపారు. ఈసారి తన సోదరుడు మోహిత్‌రెడ్డి కూడా తన తండ్రి చెవిరెడ్డి లాగే ప్రజల సంక్షేమానికి, అభివృద్ధికి పెద్దపీట వేస్తారని తెలిపారు. సప్తగిరినగర్ పంచాయతీలో ఎమ్మెల్యేగా తన తండ్రి, తుడా చైర్మన్‌గా సోదరుడు మోహిత్‌రెడ్డి సుమారు రూ.8 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారని తెలిపారు. ఈసారి మోహిత్‌రెడ్డిని ఆశీర్వదించి గెలిపించాలని స్థానిక ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో రణధీర్‌పురం తిరుమలనగర్ పంచాయతీల ఇన్‌చార్జ్‌లు లక్ష్మీనారాయణ, గుండ్రాజు శివశంకర్‌రాజు, పంచాయతీల అధ్యక్షులు మహ్మద్‌ఖాసీం, రజాక్, వార్డు మెంబర్లు దీపశ్రీ, పృథ్వీ, మురుగ, భాస్కర్‌రెడ్డి, మహేశ్వరరెడ్డి, మంజుల, వెంకటసుబ్బమ్మ, సుధా, పార్టీ నాయకులు మణి, దేవరాజులు, మల్లెల నాగరాజు, సురేంద్రరెడ్డి, తుంటి సుధాయాదవ్ పాల్గొన్నారు.

మదర్స్ మిల్క్ బ్యాంక్ ప్రారంభం రేపు



తల్లిపాల నిధి ప్రాజెక్టు పోస్టర్లు, కరపత్రాలను ఆవిష్కరిస్తున్న రోటరీ క్లబ్ ప్రతినిధులు

తిరుపతి కల్చరల్: తల్లిపాలకు నోచుకోక పోషకాహార లోపంతో అనారోగ్యానికి గురై శిశువులు మరణిస్తున్నారని, వీటిని తగ్గించాలనే సంకల్పంతో ప్రభుత్వ ప్రసూతి, శిశు వైద్యశాల సహకారంతో నూతనంగా ఏర్పాటు చేస్తున్న రోటరీ తల్లిపాల నిధి బుధవారం ఉదయం 10 గంటలకు ప్రారంభిస్తున్నట్లు రోటరీ క్లబ్ కార్యదర్శి సోము రవికుమార్ తెలిపారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన తల్లిపాలనిధి ప్రారంభానికి సంబంధించిన పోస్టర్లు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో వివిధ కారణాలతో తల్లిపాలకు నోచుకోని సుమారు 8 లక్షల మంది చిన్నారులు ఉన్నారని తెలిపారు. వీరంతా పోషకాహార లోపానికి గురవుతూ అనారోగ్యంతో మరణిస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో తల్లిపాలకు నోచుకోక పోషకాహార లోపం బారిన పడకుండా శిశువులను పరిరక్షించాలనే ఉద్దేశంతో ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిలో ఏర్పాటు చేస్తున్న తల్లిపాల నిధి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అతిథి సింగ్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభిస్తారన్నారు. ఎంతో సేవా దృక్పథంతో తాము చేపడుతున్న రోటరీ తల్లిపాల నిధి ప్రాజెక్టుకు మాతృమూర్తులు సహకారం అందించి తద్వారా అభాగ్యులైన చిన్నారులను ఆదుకునేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో రోటరీ క్లబ్ ప్రతినిధులు టెంకాలయ దామోదరం, డాక్టర్ కిషోర్, డాక్టర్ ఆసిఫ్, హేమచందర్, మట్టా పురుషోత్తంరెడ్డి, ఎంసీ రెడ్డెప్పరెడ్డి, కరుణానిధి చిరిపిరెడ్డి, రాజేష్‌కుమార్, లక్ష్మీపతి పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో వలసల వెల్లువ

తిరుపతి రూరల్: చంద్రగిరి నియోజకవర్గంలో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి వలసల వెల్లువ కొనసాగుతోంది. తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి నాయకత్వంపై నమ్మకం, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ ఫలాలు, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధి, సేవా కార్యక్రమాలకు పలువురు జై కొడుతున్నారు. సోమవారం రాత్రి తుమ్మలగుంటకు విచ్చేసిన పలు మండలాలకు చెందిన టీడీపీ నేతలకు తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

పాకాల మండలంలో...

పాకాల మండలం, దామలచెరువు పంచాయతీకు చెందిన టీడీపీ నాయకులు గురవయ్య, జయలక్ష్మి, జమీలా, రాజేశ్వరీ, అనిత, రత్నమ్మ వైఎస్సార్‌సీపీలో చేరారు.

తిరుపతి రూరల్ మండలంలో..

తిరుపతి రూరల్ మండలం, పైడిపల్లి పంచాయతీకి చెందిన తెలుగు యువత రాజశేఖర్, తేజ, విష్ణు వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పుకున్నారు.



పార్టీలో చేరిన పాకాల మండలం టీడీపీ నేతలతో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి



తిరుపతి రూరల్ పైడిపల్లికి చెందిన తెలుగు యువత నేతలతో తుడా చైర్మన్